మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :148 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 25-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## పొంగులేటి పేలుతుందన్న బాంబ్ అదేనా..?




నమస్తే హైదరాబాద్ : ధరణి ఓ అద్భుతం అని బీఆర్ఎస్. ధరణి దోపిడీకి కేరాఫ్ అని కాంగ్రెస్. ఈ రెండు పార్టీల మధ్య జరిగిన అసెంబ్లీ వార్‌లో 'ధరణి' ఓ ఎలక్షన్ టాపిక్ అప్పట్లో. ఎన్నికలయ్యాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. మరి ధరణిపై లేటెస్ట్ అప్‌డేట్ ఏంటి? దీపావళి లోపు పొలిటికల్ బాంబ్ పేలుతుందన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. వాటిలో ధరణి పేరు కూడా ప్రస్తావించారు. అంటే.. ధరణి పేరుతో భూదందా ఏమైనా జరిగిందా? దానికి సంబంధించిన ఆధారాలు దొరికాయా? ఇంతకీ ధరణి విషయంలో ఏం చేయబోతున్నారన్నదీ తెలంగాణ వ్యాప్తంగా చర్చ మొదలైంది.'భూసమస్య' అనేది చూడ్డానికి నాలుగక్షరాలే. కాని, ప్రభుత్వాలను మార్చేంత శక్తి ఉంది. భూమి పోతోందన్న ఆవేదన ఉంటే.. ఎన్ని రైతు బంధులు, ఎన్ని రైతు భరోసాలు ఉన్నా జనం పట్టించుకోరు. భూమికి సంబంధించిన ఇష్యూ కారణంగా.. ఏపీలో ఎలక్షన్ మూడ్ మారిపోయింది. అదే భూ సమస్యను ధరణి రూపంలో హైలెట్ చేయడం కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చింది. 'భూసమస్య' అని తేలిగ్గా తీసుకోడానికి లేదు. అందుకే, రేవంత్ రెడ్డి సర్కార్ దీనికి అంత ఇంపార్టెన్స్ ఇస్తోంది. ధరణిని ప్రవేశపెట్టడానికి ముందు.. నాటి సీఎం కేసీఆర్ 2020లో ఇచ్చిన ఓ స్టేట్‌మెంట్ గుర్తు చేసుకోవాలిక్కడ. 'తెలంగాణ వచ్చినప్పుడు ఎంత సంతోషంగా ఉన్నానో, ఇవాళ అంత సంతోషంగా ఉన్నాను' అంటూ మాట్లాడారు కేసీఆర్. కారణం.. ఆనాడు ధరణిని ప్రవేశపెడుతుండడమే. భూ నిర్వహణలో అవినీతి రహితంగా, బలహీనులకు మేలు చేసే విధంగా, అత్యంత సరళీకృత చట్టాలు-విధానాలు తీసుకొచ్చాం అని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడారు. అందులో భాగంగానే రెవెన్యూ అధికారుల విచక్షణాధికారాలను పూర్తిగా రద్దు చేశారు. తహశీల్దారు నుంచి జాయింట్ కలెక్టర్ వరకు ఎవరికీ విచక్షణాధికారాలు లేకుండా చేశారు. వీలైనన్ని సేవలను ఆన్‌లైన్‌లోకి తీసుకొచ్చారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే నిమిషాలు లేదా గంటల వ్యవధిలోనే పట్టాదారు పాస్‌బుక్‌లో చేర్పులు, తొలగింపులు జరిగిపోతాయన్నారు. మ్యుటేషన్ కూడా వెంటనే అయిపోతుందని చెప్పారు. ఈసీని ఎప్పుడు కావాలంటే అప్పుడు చూసుకునే వెసులుబాటు ఇచ్చారు. ఎంక్వైరీ చేసే పద్ధతి లేకుండానే వారసత్వ భూమిని వారసులకు ఇచ్చేస్తారు. రిజిస్ట్రేషన్ చేయకూడని భూములను ఆటో లాక్ చేస్తారు. రెవెన్యూ కోర్టులను రద్దు చేసి ఫాస్ట్‌ట్రాక్ ట్రిబ్యునల్స్ తీసుకొచ్చారు. ఇలా పాజిటివ్ అంశాలు చాలానే ఉన్నాయి. అయినా సరే.. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ధరణిని ఓ ప్రచారాస్త్రంగా మలుచుకుంది కాంగ్రెస్. ధరణిపై ఆనాటి మాటల యుద్ధాన్ని ఎవరూ మరిచిపోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఆలస్యం ధరణిని రద్దు చేస్తామని అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రతి ఊరు, ప్రతి వాడా ప్రచారం చేశారు. పేదల చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూమిని ధరణి పేరుతో మళ్లించారని ఆరోపించారు. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన 25 లక్షల లావాదేవీలపై విచారణ జరగాలని కూడా ఆనాడు డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ సింపుల్ సాఫ్ట్ వేర్ కాదు.. దోపిడీ చేసేందుకు తీసుకొచ్చారంటూ ఎన్నెన్ని విమర్శలు చేశారో. దీంతో ధరణి ఎంత గొప్పదో చెబుతూ స్వయంగా కౌంటర్ అటాక్ చేశారు ఆనాటి సీఎం కేసీఆర్. ధరణిని రద్దు చేస్తామనే వాళ్లనే బంగాళాఖాతంలో వేయాలని పిలుపునిచ్చారు. ఒకవేళ ధరణిని రద్దు చేస్తే.. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అగిపోతాయంటూ ప్రచారం చేశారు. అదే సమయంలో బీజేపీ కూడా ధరణిపై మాట్లాడాల్సిన పరిస్థితి వచ్చింది. ధరణిని రద్దు చేయబోం గానీ.. అందులో ఉన్న సమస్యలను పరిష్కారిస్తామంటూ చెప్పుకొచ్చింది.

## తెలంగాణలో కరెంట్ షాక్ తప్పదా..!



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో విద్యుత్ చార్జీలు పెంచాలన్న డిస్కమ్‌ల ప్రతిపాదనలపై ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (%జు=జ%) ఇప్పటికే చర్చలు ప్రారంభించింది. హైదరాబాద్ కల్యాణ్‌నగర్ ట్రాన్స్‌కో ఆఫీసులో జరిగిన %జు=జ% బహిరంగ విచారణలో విద్యుత్ చార్జీలపై చర్చలు జరిగాయి. తెలంగాణ డిస్కమ్ తమ ప్రతిపాదనలను ఈఆర్సీకి సమర్పించింది. పంపిణీ నష్టాలను 4.75 శాతానికి తగ్గించామని, ప్రతీ యూనిట్‌కి 6రూపాయల 45పైసలు స్పెసిఫిక్ రెవెన్యూ వస్తోందని ఈఆర్సీకి నివేదించారు . నెలకు 300 యూనిట్లకు పైగా వినియోగించే గృహ వినియోగదారుల ఫిక్స్‌డ్ ఛార్జీలపై స్వల్ప పెంపును ప్రతిపాదించింది %ు+ూాణజూ%.పేద, మధ్య తరగతి గృహ వినియోగదారులపై ఎలాంటి భారం వేయటంలేదని సీఎండీ ముషారఫ్ ఫరూఖి పేర్కొన్నారు. అయితే.. లోటును భర్తీచేసేందుకు మూడు కేటగిరీల్లో చార్జీలను సవరించాలని డిస్కమ్‌లు ప్రతిపాదించాయి. ఈఆర్సీ ఈ ప్రతిపాదనలను ఆమోదిస్తే 1200 కోట్ల ఆదాయం వస్తుందని డిస్కమ్‌లు అంచనావేస్తున్నాయి. అయితే డిస్కమ్‌ల ప్రతిపాదనలను ఆమోదించవద్దని బహిరంగవిచారణకు ముందే ఈఆర్సీ ఛైర్మన్‌ని కలిశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. అయితే.. తెలంగాణలో విద్యుత్‌చార్జీలు పెరగబోతున్నాయన్న బీఆర్ఎస్ , ఈఆర్సీ బహిరంగ విచారణలో తన వాదన వినిపించింది. ఈ ప్రతిపాదనలను విటో చేయాలని బీఆర్ఎస్.. ఈఆర్సీని కోరింది. కాంగ్రెస్ ప్రభుత్వం డిస్కంలతో వ్యాపారం చేస్తోందని బీఆర్ఎస్ లీడర్లు మధుసూదనాచారి, మహమూద్ అలీ ఆరోపించారు. విద్యుత్ ఛార్జీలు పెంచొద్దని ఈఆర్సీకి తమ అభిప్రాయం చెప్పామన్నారు. విద్యుత్ డిమాండ్‌ని కావాలని అధికంగా చూపెడుతున్నారని వాదించారు విద్యుత్ రంగ నిపుణుడు వేణుగోపాల్. డిస్కంల ఏఆర్ఆర్‌లతో వచ్చే ఐదు నెలల్లో సుమారు మూడు వేల కోట్ల భారం పడుతుందని అంచనావేశారు. ఛార్జీలు పెంచకుండానే భారం వేయాలని విద్యుత్ సంస్థలు చూస్తున్నాయన్నారు.

## ఆదిలాబాద్, కరీంనగర్, సిరిసిల్లలో
## కేటీఆర్ పర్యటన



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: రైతాంగ సమస్యలపై బీఆర్ఎస్ (%దీ=ూ%) ఉద్యమ బాట చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ సిరిసిల్ల లో పర్యటించనున్నారు. మరి కాసేపట్లో కేటీఆర్ హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ బయలుదేరనున్నారు. ఉదయం 11:30 గంటలకు అదిలాబాద్ రాంలీల మైదానంలో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో రైతు పోరుబాట మహాధర్నా జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరవుతున్నారు. ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఆదిలాబాద్ నుంచి రువారం సాయంత్రం కేటీఆర్ కరీంనగర్ వెళతారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి మరణించిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.. అక్కడి నుంచి సిరిసిల్లకు వెళతారు. రాత్రి సిరిసిల్ల క్యాంపు కార్యాలయంలో కేటీఆర్ బస చేస్తారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు సిరిసిల్లలో విద్యుత్ చార్జీల పెంపుపై బహిరంగ చర్చ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం కేటీఆర్ హైదరాబాద్‌కు బయలుదేరి వస్తారు. రేపు సాయంత్రం 5 గంటలకు పార్క్ హయత్ హెూటల్‌లో ఒక కార్యక్రమానికి కేటీఆర్ హాజరవుతారు.

## కాంగ్రెస్ సర్కార్‌పై ఎమ్మెల్యే సబిత ఫైర్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ : మొన్న నల్లగొండ, నిన్న వరంగల్, నేడు సిరిసిల్ల, డిచ్‌పల్లి పోలీస్ బెటాలియన్లలో ఆందోళన చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ భార్యల ఆవేదన.. అరణ్య రోదనేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. మూడు రోజులుగా వివిధ బెటాలియన్లలో పోలీస్ కానిస్టేబుళ్ల భార్యలు చేస్తున్న ఆందోళన ప్రభుత్వానికి పట్టదా..? అని ఆమె నిలదీశారు. పోలీసు విధులు కాకుండా కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చేయిస్తున్నారంటూ.. ఆయా బెటాలియన్ల ముందు పోలీసుల భార్యలు ఆందోళనకు దిగడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని సబితా మండిపడ్డారు. భార్యలు రోడ్డెక్కితే భర్తలను సస్పెండ్ చేస్తారా? పోలీసుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకొంటోంది. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏక్ పోలీస్ నినాదం ఏమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని, రోడ్డెక్కిన ఆడబిడ్డల గోడును పరిష్కరించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

## యాదాద్రి వరకు ఎంఎంటీఎస్..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే నిర్మాణాత్మకంగా పనిచేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త రైల్వేలైన్‌ల ఏర్పాటు, డబ్లింగ్, త్రిబ్లింగ్, క్వాట్రిబ్లింగ్, ఎలక్ట్రిఫికేషన్ వంటివి వేగంగా పూర్తిచేస్తున్నారని అన్నారు. 90 శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తిచేశారని తెలిపారు. ఇవాళ(గురువారం) రైలు నిలయంలో కిషన్‌రెడ్డి రైల్వే అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 40 రైల్వే స్టేషన్లను అధునీకరిస్తున్నామని అన్నారు. కాజీపేటలో రూ.680 కోట్లతో రైల్వే మానిఫ్యాక్షరింగ్ యూనిట్ (ఆర్.ఎం.యూ) రాబోతుందని స్పష్టం చేశారు. 2025 ఆగస్టు నాటికి అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. ఫైనల్ లోకేషన్ సర్వేలో 15 ప్రాజెక్టులకు గానూ 2,647 కి. మీలు ఉంటుందని.. దీని కోసం సుమారు..రూ. 86వేల కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. కొత్త ప్రాజెక్టుల్లో 13 ప్రాజెక్టులకు 1,445 కి, మీల నిర్మాణానికి...రూ. 17,862 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయించామని అన్నారు. పనులు త్వరలోనే ప్రారంభిస్తామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. రేవంత్ ప్రభుత్వం రైల్వే

2లో

## కాళేశ్వరం అవకతవకలపై విచారణలో
## కమిషన్ దూకుడు



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై చంద్ర ఘోష్ కమిటీ విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్ట్‌ను ఇప్పటికే చంద్ర ఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్ట్‌పై పలు ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది, విచారణకు సంబంధించిన పలు విషయాలను ఇవాళ (గురువారం) మీడియాకు కాళేశ్వరం కమిషన్ చీఫ్ చంద్ర ఘోష్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై మాజీ %జుచీజ% నల్లా వెంకటేశ్వర్లు విచారణ ఇవాళ(గురువారం) ముగిసింది . రేపు(శుక్రవారం) మరోసారి విచారణకు హాజరు కావాలని కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్ర ఘోష్ ఆదేశించారు. వెంకటేశ్వర్లను రెండు విడతలుగా కమిషన్ చీఫ్ విచారించారు. రేపు మళ్లీ విచారణకు రావాలని వెంకటేశ్వర్లను ఆదేశించారు. బహిరంగ విచారణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును పలుమార్లు వెంకటేశ్వర్లు ప్రస్తావించారు. టెక్నికల్ అంశాల తర్వాత డీపీఆర్ ఎవరు అప్రూవల్ చేశారని వెంకటేశ్వర్లను ప్రశ్నించారు. డీపీఆర్ అప్రూవల్ మాజీ ముఖ్యమంత్రి చేశారని కమిషన్ ముందు మాజీ ఈఎన్సీ చెప్పారు.

# యాదాద్రి వరకు ఎంఎంటీఎస్..

ప్రాజెక్టులకు సహకారం లేకపోయినా సుమారు రూ. 650 కోట్లతో వచ్చే రెండేళ్లలో ఎంఎంటీఎస్ యాదాద్రి వరకు పొడిగిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగర ప్రజలు, భక్తులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సుమారు రూ.6,000 కోట్ల నిధులను ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించారని అన్నారు. ఇప్పటికే రూ.33వేల కోట్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం వాటా ఇవ్వకపోవడంతో కొన్ని రైల్వే ప్రాజెక్ట్ పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్ భూసేకరణతో పాటు రైల్ రింగ్ రోడ్ సర్వే కూడా కొనసాగుతుందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

# కాళేశ్వరం అవకతవకలపై విచారణలో కమిషన్ దూకుడు

డీపీఆర్‌లు వేర్వేరుగా చేశారా ఒకే డీపీఆర్ ఉందా అని ప్రశ్నించారు. మూడు బ్యారేజీలకు వేర్వేరుగా ఒకసారి మొత్తం కలిపి మరొకసారి రెండు డీపీఆర్లు ఉన్నాయని ఈఎన్సీ తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ కింద కోల్బెడ్ టెస్టులు నిర్వహించారా !....కోల్బెడ్ ఆనవాళ్లు గుర్తించినట్లు రిపోర్టులు ఉన్నాయా అని కమిషన్ చీఫ్ అడిగారు. బ్యారేజీలలో నీళ్లను నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించారు

ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే నీళ్లను నిలువ చేసినట్లు కమిషన్ చీఫ్ ముందు మాజీ %జుచీజ% వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రతిరోజు రెండు టీఎంసీలు ఎత్తిపోసేందుకు 40 వేల కోట్ల వరకు ఉండే ఖర్చు 3 టీఎంసీలు అయ్యేసరికి డబుల్ ఎలా అయిందని నిలదీశారు. కేవలం అదనంగా 2 లక్షల ఎకరాల కోసం అన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలా అని ప్రశ్నించారు. ప్రాణహిత – చేవెళ్ల వద్ద రెండు లిఫ్టులు ఉన్నాయని.. తక్కువ విద్యుత్తు ఖర్చు అవుతుందని.. మరి కాళేశ్వరం మూడు లిఫ్టులను ఎక్కువ విద్యుత్ ఖర్చులు ఎందుకు చేశారని కమిషన్ చీఫ్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నార్మల్ ప్రాజెక్టు కాదని.. ఇది ప్రత్యేకమైన గ్యారేజీ అని మాజీ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) : కూకట్పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన దాదాపు 15 మంది కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు 5లక్షల 90వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య కూకట్పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,బండి రమేష్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావులకి కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో మాజీ మంత్రి సుడిగాలి పర్యటన

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ పోతుగంటి యాదగిరి తల్లి సోమనరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మణ్ తండా గ్రామంలోని భూక్య భాష వారి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు. అదే గ్రామానికి చెందిన భానోతులి%శీ%గా మనువడు ఇటీవల అనారోగ్యంతో మరణించగా. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దమడూరు గ్రామంలోని బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దూడల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలా సోమ సుందర్, ఆలకుంట్ల యాదగిరి, షీలా తిరుమలేష్, హనుమంతు, కడవెండి గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు

# సాలార్జంగ్ కంచె సర్వే నెం: 1,10, 11 లోని సీలింగ్ భూమి దళారులకు ధారాదత్తమేనా...?



- సీలింగ్ భూమిలో నిర్మాణాలను కూల్చేసిన స్థలంలో యధావిధిగా అక్రమ నిర్మాణాలు
- అధికారపార్టీ నాయకుల చేతిలో కీలుబొమ్మలవుతున్న రెవెన్యూ అధికారులు..
- సర్వే నెంబర్ 1,10,11 లో సుమారు 39 ఎకరాల సీలింగ్ భూమి..
- 39 ఎకరాల్లో మౌలిక వసతులకు పోను మిగతా స్థలానికి హద్దురాళ్ళు పాతి ఫెన్సింగ్ వేయాలి
- మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే మిట్ట నరసయ్య గౌడ్







మేడ్చల్ జిల్లా ,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సాలార్జంగ్ కంచె సర్వే నెం: 1 ,10 ,11 లో సుమారు 39 ఎకరాలు సీలింగ్ భూమి ఉంది అని ఇందులో సర్వే నెం: 1/%జూ% లో 6 ఏకరాల 10 గుంటలు, సర్వే నెంబర్ 10 లో 17.15గుంటలు, సర్వే నెంబర్ 11 లో 15.10 గుంటలని ఇందులో డబుల్ బెడ్ రూమ్ లకు, డంపింగ్ యార్డ్, సబ్ సబ్ స్టేషన్లకు కేటాయించిన భూమి పోగా మిగతా సీలింగ్ భూమికి హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని మిట్ట నరసయ్య గౌడ్ అన్నారు.

**సర్వే. నెం 1 సీలింగ్ లో రాజకీయ దళారుల ప్లాట్ల దందా...**

సీలింగ్ భూమిని రాజకీయ దళారులు ప్లాట్లు చేసి అక్రమంగా అమ్ముకొని భవనాల నిర్మిస్తున్నారని,ఈ విషయం పై పర్వతాపూర్ గ్రామస్తులు స్థానిక నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన మేడిపల్లి రెవిన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారని అన్నారు..

**కనుమరుగైన పేదలకిచ్చిన 60 గజాల పట్టా స్థలాలు...**

పర్వతాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 1, 10 ,11, లో సుమారు 39ఎకరాల సీలింగ్ భూమి ఉందని ,ఈ సీలింగ్ భూమిని కొంతమంది గ్రామ పెద్దలు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చేతులు కలిపి అక్రమంగా లే అవుట్ చేసి పాత గ్రామపంచాయతీ నుండి దొంగ పత్రాలు సృష్టించి ఎల్ఆర్ఎస్
చెల్లింపుల పేరుతో దొంగ పర్మిషన్లు పొంది.ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని, ఇట్టి స్థలంలో 1996 లో హుడా ఆధ్వర్యంలో లే అవుట్ వేసి గ్రామంలో ఉన్న పేదలకి దాదాపు 147 కుటుంబాలకి 60 గజాల చొప్పున ప్లాట్స్ ఇచ్చారనడానికి తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని అప్పుడు వేసిన హుడా లే అవుట్ పర్మిట్ నెంబర్ లబ్ధిదారులకు ఇచ్చిన పట్టా రికార్డు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడినాక పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంతమంది కార్పొరేటర్లు కబ్జాదారులతో చేతులు కలిపి ఈ సీలింగ్ భూమిని కబ్జా చేయాలనే నెపంతో అప్పుడున్న బీఆర్ఎస్ పార్టీ అధికారం అడ్డుగా పెట్టుకొని వారు అక్రమ లే అవుట్ చేసి అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చి నిర్మాణాలు చేపడుతున్నారని ఈ విషయంపై మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే, జాతీయ అటల్ సమ్మాన్ అవార్డు గ్రహీత డాక్టర్ మిట్ట నరసయ్య గౌడ్ పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ భూములు కాపాడాలని ఒక వైపు ముఖ్యమంత్రి కోరుతున్నా,స్థానిక ఉన్నతాధికారులు మాత్రం అక్రమార్కులతో చేతులు కలిపి ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరిస్తున్నారని వారు ఆరోపించారు.ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ అక్రమ లే అవుట్ తొలగించి సీలింగ్ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని మిట్ట నరసయ్యగౌడ్ కోరారు. ఈ సీలింగ్ భూమిని సర్వే చేసి హద్దులు నాటి కంచె వేసేంతవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని వారు తెలిపారు. కూల్చివేసిన స్థలంలో యధావిధిగా అక్రమ నిర్మాణాలు...

సర్వే నెం. 1 సీలింగ్ లో ని 6 ఎకరాల 10గుంటల స్థలం సాయి ఐశ్వర్య, సత్యనారాయణపురం కాలనీలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేసిన స్థలంలోనే అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లోనై కోర్ట్ ఆర్డర్ ముసుగులో తిరిగి యదేచ్చగా నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని వెంటనే ఆపి అక్రమనిర్మాణ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.

# ఘనంగా గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఎస్ఆర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ ఫణీంద్ర సీనియర్ నాయకులు మేకల మైకేల్, సంజీవరావు మగ్దూం ,మోయిజ్ బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు,లక్ష్మీనారాయణ, గిరి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# క్రంచీ ట్రీట్' లాంటి న్యాచురల్ ప్రాడక్ట్ అవసరం ఎంతైనా ఉంది శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్ గ్రీన్ క్యూరీస్ కంపెనీ కొత్తగా ప్రవేశపెట్టిన పోషక ఆహార ఉత్పత్తి “క్రంచీ ట్రీట్” ప్రాడక్ట్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, కొత్త ఉత్పత్తిని “క్రంచీ ట్రీట్” ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్యూరీస్ ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సోషల్ మీడియా ప్రభావవంతులు, ఇతర ప్రొఫెషనల్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొడక్ట్ లాంచ్ అనంతరం అరికేపూడి గాంధీ మాట్లాడుతూ క్రంచీ ట్రీట్ ప్రాడక్ట్ లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇంతకు ముందు గ్రీన్ క్యూరీస్ వారి పెయిన రిలీవింగ్ జెల్ గో పెయిన్ ని లాంచ్ చేశానని , అది ఈ రోజు మార్కెట్లో బ్రహ్మాండంగా విస్తరించిందని అన్నారు. క్రంచీ ట్రీట్ వంటి పోషకాహార ఉత్పత్తులు నేటి సమాజంలో ఎంతో అవసరమని, ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకోవడం, వారి రోజువారీ ఆహారపు అలవాట్లలో మార్పులు చేయడం అనివార్యమైందన్నారు. ఈ కొత్త ఉత్పత్తిలో ఉన్న ప్రోటీన్లు, విటమిన్లు, మరియు మినరల్స్ ప్రతి వయసు వారికి బలం ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందిస్తాయని తెలిపారు. నిపుణుల నైపుణ్యంతో ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల్లో, కాలుష్య పరిస్థితుల్లో, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆరోగ్యం కోసం క్రంచీ ట్రీట్ లాంటి న్యాచురల్ ప్రాడక్ట్ అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మార్కెట్ లో కల్తీ నూనెలు, కల్తీ ఫుడ్ తో రకరకాల వ్యాదులు వ్యాపిస్తున్నాయని ప్రజానీకం ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రోటీన్ ఫుడ్ తినడం అనేది పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు అలవాటు చేయవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. గ్రీన్ క్యూరీస్ కంపెనీ వారు ప్రజల ఆరోగ్య దృశ్య ఆలోచించి క్రంచీ ట్రీట్ లాంటి మంచి ప్రాడక్ట్ ని ఉత్పత్తి చేశారని కొనియాడారు. అది తన చేతుల మీద లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, ఈ రకమైన ఉత్పత్తులు వ్యాపారరంగంలో కొత్త అవకాశాలను సృష్టించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తాయని గాంధీ తెలియజేశారు. స్థానికంగా తయారైన ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇలాంటి కొత్త కంపెనీలు సమాజంలో చాలా మంచి మార్పు తీసుకురాగలవు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ శ్రీధర్ యాలాల మాట్లాడుతూ, “క్రంచీ ట్రీట్” ప్రొడక్ట్ ప్రత్యేకంగా ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అందించేందుకు రూపొందించబడిందని వివరించారు. ఇది హెల్తీ న్యూట్రీషన్ స్నాక్ అని, రెడీ టు ఈట్ ప్రాడక్ట్ అని తెలియజేశారు. ఇది న్యాచురల్ ప్రాడక్ట్ అని అంటే పూర్వకాల పద్ధతిలో ఇది ఎలాంటి ఆయిల్ ఉపయోగించకుండా డ్రై హీట్ బేక్ చేయబడిందని తెలిపారు. గ్రీన్ క్యూరీస్ బృందం చేసిన పరిశోధనతో మరియు నాణ్యత ప్రమాణాలతో రూపొందించిన ఈ క్రంచీ ట్రీట్ లో ప్రొటీన్లు, మినరల్స్, విటమిన్లు వంటి 10కి పైగా పోషక పదార్థాలు ఉన్నాయని తెలిపారు. క్రంచీ ట్రీట్ లో ప్రోటీన్ ఎక్కువగా ఉండి, కార్బ్స్ తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది మన ఆరోగ్యకరమైన జీవన శైలికి సరిగ్గా సరిపోతుందన్నారు. సమతుల ఆహారానికి అనుకూలంగా ఉండే ఈ స్నాక్, విటమిన్స్ మరియు మినరల్స్ తో నిండిపోయి, మనందరికీ ప్రతి రోజు పూర్తి శక్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ తో పాటు, గ్రీన్ క్యూరీస్ ఎండి పీవీ రమణ, డైరెక్టర్ శ్రీధర్ యాలాల, మార్కెటింగ్ హెడ్స్ ప్రకాష్, వినయ్ గుప్తా, శంకర్ బాబు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక, రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. అందరూ ఈ కొత్త ఉత్పత్తి తమ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లలో పెద్దగా మార్పు తీసుకువస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ లాంచ్ కార్యక్రమం నేటి పోషకాహార అవసరాలకు సరైన సమాధానం కలిగించే ఉత్పత్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన బబ్బురి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు , దేవరుప్పుల మండలంలోని పెద్దమదూరు గ్రామానికి చెందిన దూడల సోమయ్య గుండెపోటుతో నాలుగు రోజుల క్రితం మరణించగా గురువారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చిన్న వయసులో సోమయ్య మరణించడం అత్యంత విషాదకరమని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి రాముల బబ్బురి యాదగిరి,మాజీ ఎంపీటీసీ పానుగంటి గిరి,మాజీ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్,పార్టీ నాయకులు నారెడ్డి సంజీవరెడ్డి,శ్యామల సుధాకర్ రెడ్డి ,కారుపోతుల సత్తయ్య ,కారుపోతుల సోమయ్య ,పోచంపల్లి కొండయ్య,గనుపాక శ్రీను,బబ్బూరి శ్రీను ,పార్టీ యువజన నాయకులు,చంద్రగిరి సంపత్,దండేబోయిన కుమార, మానుపాటి ఉపేందరతదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య పనులను పరిశీలించిన కొండల్ రెడ్డి



పోచారం అక్టోబర్ 24 (నమస్తే హైదరాబాద్) : మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల ప్రత్యూష కాలనీ, బాలాజీ నగర్, మెయిన్ రోడ్, వెంకటాపురం చౌదరిగూ డలలో పరిశుద్య పనులను పరిశీలించి కాలనీలలోని సమస్యలను అడిగి, వినతి పత్రాలను తీసుకున్న పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి కొండల్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి...

## ఎమ్మెల్యే అరికపూడి,జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి




నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) :శేరిలింగంపల్లి జోనల్ స్థాయిలో ఆయా శాఖలతో సమన్వయ సమావేశం జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జోనల్ కార్యాలయంలో జరిగింది . సమన్వయ సమావేశానికి హౌపోలీసు, ట్రాఫిక్, ఇంజినీరింగ్ ,ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, రెవిన్యూ, హౌవిద్యుత్, బయోడైవర్సిటీ, పట్టణ ప్రణాళిక, ఎన్ఆర్‌డీపీ,జలమండలి, హెచ్ఆర్‌డీసీఎల్,హెల్త్?, పారిశుద్ధ్యం సహా హౌపలు హౌవిభాగాధిపతులు పాల్గొన్నారు.ఈ సమన్వయ సమావేశానికి పీఏసీ ఛైర్మన్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని హౌఅన్నారు. హౌనానాటికీ పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ వాహనాల వినియోగం ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే ప్రాంతంగా ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్నందున హౌసమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని , సమన్వయం లోపిస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని,పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృదిని చేపట్టాలని హౌసూచించారు. హౌగంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవీ థియేటర్ రహదారి విస్తరణ సహా లింక్ రహదారుల నిర్మాణానికి హౌయుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని , అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేసారు. జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రహదారుల విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంబాల మార్పును వేగవంతం చేపట్టాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి గాను జంక్షన్‌లను మరింతగా విస్తరించాలని, ఉపయోగంలో లేని, ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న బస్సు షెల్టర్ల తొలగించనున్నామన్నారు. లింగంపల్లి రస్తాలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లింగంపల్లి చౌరస్తా హౌనుంచి కూకట్‌పల్లి వరకు సర్వీసు రోడ్డును నిర్మించాలని జోనల్ కమీషనర్ పేర్కొన్నారు. పలు చెరువులలో డ్రైనేజీ నీరు కలుస్తున్నందున డైవర్షన్ చానళ్ల ద్వారా మురుగు నీటిని డ్రైనేజీలలోకి దారి మళ్లించాలన్నారు. దుర్గం చెరువు వాకింగ్ ట్రాక్‌పైకి డ్రైనేజీ నీరు చేరి వాకర్లకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నందున తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. జలమండలి అధికారులు ఎప్పటికపుడు క్షేత్రస్థాయిలో తరచూ లీకవుతున్న డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని, సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు. పటాన్ చెరు ఆర్‌సీపూర్, యూసుఫ్‌గూడ సర్కిళ్ల పరిధిలో చెరువుల సుందరీకరణ, జంక్షన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. పాదచారుల సౌకర్యం కోసం నిర్మించిన ఫుట్ పాత్‌లపై నెలకొన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ పోలీసు ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో తొలగించాలని, వాటిని పునరుద్ధరించాలన్నారు. పలు విభాగాల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి క్షేత్రస్థాయి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్యల్లేకుండా చూడాలన్నారు. సమన్వయ సమావేశంలోని అంశాలపై తగు పురోగతిని నిర్ణీత గడువులోగా చూపించాలని, తరచూ సమీక్షల ద్వారా మరింత మెరుగైన పరిస్థితుల కల్పనకు కృషి చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఈ సమావేశంలోహౌఅడిషనల్ డీసీపీ జయరాం రెడ్డి, డీసీలు హౌముకుంద రెడ్డి,మోహన్ రెడ్డి,సురేష్, సుల్తానా పలు విభాగాల అధికారులు జిహెచ్ఎంసీ హౌఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం ఒకరికి వీడ్కోలు... మరొకరికి స్వాగతం



నమస్తే హైదరాబాద తుంగతుర్తి మండల పరిధిలోని గుడి తండా ఆవాసం రాజ తండ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై తాళ్ల సింగారం వెళ్లిన ఉపాధ్యాయులు గోసుల వెంకన్న కు వీడ్కోలు పలికిన అనంతరం ఇదే గ్రామానికి 2024 డీఎస్సీ ద్వారా ఎంపికై పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయురాలు సామ కల్పనకు గ్రామస్తుల స్వాగతం పలికారు. ఈ మేరకు పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామం మాజీ సర్పంచ్ గుగులోతు భారతి పుణ్యా నాయక్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక పొందుతారని తెలియజేస్తూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రజిత, సాలమ్మ, బిచ్చ, బుజ్జి, సకం సోను సింగ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక సమస్యలపై ఎమ్మెల్యే నాయిని కి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్



కాజిపేట్ అక్టోబర్ 24 ( నమస్తే హైదరాబాద్ ) 63వ డివిజన్లోని హిందూ స్మశాన వాటిక క్రిస్టియన్ సమాధులలో దీపావళి మరియు ఆల్సోల్స్ డే రోజున విద్యుత్ దీపాలు మరియు మంచినీటి సౌకర్యాలు కల్పించి ఒక మోడల్ స్మశాన వాటిక గా రూపు రేఖలు మార్చి అభివృద్ధిపదంగా తీసుకువెళ్లాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రావేందర్ రెడ్డి కి కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే కి డివిజన్ కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు

## తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడు వినేది ఎవరు?...











నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని తెలిపారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ జగన్ ,ఉదయ్, భవాని ,శంకర్ నరేందర్, మహేష్ ,సతీష్ ,వెంకటేష్ శివ, అనూష ,కీర్తన ,మమత విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు లేదు

నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 24) మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని విమర్శించే స్థాయి ఇసుక దందా చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు గౌడ్ అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన గాలి నీరు అందించాలని ఒక మంచి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే తమ బిఆర్ఎస్ పార్టీ పునాదులు లేకుండా లేచిపోతాయని భయంతో విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నతమైన స్థానంలో పుట్టిన నేత అని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తొలిసారి నామినేషన్ వేసిన రోజు కనీసం ఇండికా కారు లేని నాయకునికి ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఇసుక దంద చేసి అవినీతి సొమ్మును కూడ గట్టుకున్న కిషోర్ మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలిసారి మంత్రి అయిన సమయంలో నువ్వు ఎక్కడ ఉన్నావు ఒకసారి గుర్తు చేసుకో అని ప్రశ్నించారు. ఇకనైనా అహంకారపూరితమైన



మాటలను వదిలి మంచి మాటలతో గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తుంగతుర్తి నియోజకవర్గం గ్రామాలలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి, బయ్యం వెంకన్న, యారాల ఇంద్రసేనా రెడ్డి, ఆలకుంట్ల బాలకృష్ణ,మోహన్ రెడ్డి,మామిడి నాగయ్య,జక్కలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిశోర్ కు లేదు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 24: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనియెడల నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనూక్,కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు, బొంకూరి రమేష్, బొంకూరి నాగయ్య, జనార్ధన్, మాచర్ల అనిల్, మధు, సుమన్,రమేష్ , మిర్యాల శ్రీను,జటంగి లింగయ్య, అవిలయ్య, భూక్య మధు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు..

నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం బంజారాహిల్స్ లోని శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాల లో సెమినార్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా 21-10-2024 నుండి 27-10-2024 వరకు వారోత్సవాలు ఉన్నాయని మొబైల్ వాడకం అనే టాపిక్ పైన వ్యాసరచన పోటీలు ఉన్నాయని నిర్వాహకులు భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని అలా వాడకూడదని, వాటి వల్ల వచ్చే లాభాలను మరియు నష్టాలను వివరంగా తెలియజేశారు. భువనగిరి పట్టణ టౌన్ ఎస్ఐ బి కుమారస్వామి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించి తల్లిదండ్రులకు కళాశాలకు సహకరించాలని కోరారు. సామాజిక కార్యకర్త మరియు లుంబిని



గ్రూపు విద్యాసంస్థల అడ్వైజర్ బాలేశ్వర్ మాట్లాడుతూ మొబైల్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదు అని నేను స్మార్ట్ ఫోన్ వినియోగించనని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని ఏ విషయం నైనా సరళంగా ముగించాలని, సుధీర్ఘంగా మాట్లాడితే ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి అధ్యాపకులు యాకూబ్, రామకృష్ణ, వీరయ్య, శ్రీకాంత్, మల్లేష్, మోయిన్, శ్యాం కుమార్, నాగ మల్లేష్, అశోక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవంబర్ 8న బీసీ కమిషన్ చైర్మన్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో పర్యటన - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నమస్తే హైదరాబాద్ : వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గారి నేతృత్వంలో నవంబర్ 8వ తేదీన మహబూబ్ నగర్ కలెక్టరేట్లు సమావేశం కానున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నవంబర్ 8వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్.సి / ఎస్.టి / బి.సి / మైనారిటీ / సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణ పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి 5 సెట్లను మహబూబ్ నగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..